# గర్భోపనిషత్తు

## [ కృష్ణయజుర్వేదం ]

: వ్యాఖ్యాత :

**మహాభారత పరిశోధకులు**

**"అభినవ వ్యాస", "జ్ఞానప్రపూర్ణ"**

**శ్రీ దేవిశెట్టి చలపతిరావు B.Sc[Ag]**

వ్యవస్థాపకులు

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం : చిలకలూరిపేట.

Website : WWW.SRICHALAPATHIRAO.COM

Email : care@srichalapathirao.com

Contact : +91 80085 39770 / +91 95388 58115

**Join eSatsang daily at 7:00 PM IST**

**ZOOM : 3196189131 / 12345678**



: వ్యాఖ్యాత :

## మహాభారత పరిశోధకులు

## "అభినవ వ్యాస", "జ్ఞానప్రపూర్ణ"

# శ్రీ దేవిశెట్టి చలపతిరావు B.Sc[Ag]

వ్యవస్థాపకులు
ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం : చిలకలూరిపేట.
Website : WWW.SRICHALAPATHIRAO.COM
Email : care@srichalapathirao.com
Contact : +91 80085 39770 / +91 95388 58115

**Join eSatsang daily at 7:00 PM IST**

**ZOOM : 3196189131 / 12345678**

# గర్భోపనిషత్తు

## [ కృష్ణయజుర్వేదం ]

**శాంతి పాఠం:**

**ఓం సహనావవతు! సహనౌభునక్తు!**

**సహవీర్యం కరవావహై!**

**తేజస్వినావధీతమస్తు! మావిద్విషావహై!**

**ఓం శాంతిః శాంతిః శాంతిః ||**

**భావం:-** పరమాత్మ గురుశిష్యులైన మా ఇరువురినీ రక్షించుగాక. ఈ ఉపనిషత్తు బోధించే జ్ఞానాన్ని మేం ఇరువురము అనుభవించెదము గాక. మా ప్రయత్నం ద్వారా ఉపనిషత్తులోని జ్ఞానాన్ని గ్రహించి ఆచరించే శక్తిని సామర్థ్యాన్ని పొందెదముగాక. మా ఇరువురి ప్రయత్నము తేజోవంతమగుగాక. మా ఇద్దరి మధ్య ద్వేషభావము కలుగకుండుగాక!

**మం||ఋతుకాలే సంప్రయోగతః**

**ఏకరాత్రోషితం కలలం భవతి || 1**

**భావం:-** ఋతుకాలంలో సంయోగం తరువాత శుక్ల శోణిత పదార్థము (పురుషవీర్య కణం స్త్రీ అండంతో కలిసి ఐక్యమై పోయిన తర్వాత ఏర్పడిన పదార్థం). ఒక్క రాత్రి గడిస్తే ముద్ద అవుతుంది.

**మం||సప్త రాత్రోషితం బుద్బుదంభవతి |**

**అర్థమాసా భ్యంతరేణస్పిభోభవతి|**

**మాసాభ్యంతరేణ కఠినోభవతి |**

**మాసద్వయేన శిరః కురుతే |**

**మాసత్రయేణ పాదప్రదేశోభవతి |**

**చతుర్థేమాసే జఠర కటి ప్రదేశో భవతి |**

**పంచమే మాసే పృష్ఠ వంశో భవతి |**

**షష్ఠే మాసే నాసాక్షి శ్రోత్రాణి భవతి |**

**సప్తమే మాసే జీవ సంయుక్తో భవతి |**

**అష్టమే మాసే సర్వ సంపూర్ణో భవతి |**

**నవమే పీవతే ||** **2**

**భావం:-** ఆ ముద్ద ఏడురాత్రులు గడిస్తే బుడగ అవుతుంది. 15 రోజులు గడిస్తే పిండం అవుతుంది. ఒక నెల రోజులు గడిస్తే ఆ పిండం గట్టిపడుతుంది. రెండు మాసములు గడిస్తే శిరస్సు ఏర్పడుతుంది. మూడు మాసముల తరువాత పాదాలు ఏర్పడుతాయి. నాలుగవ మాసములో పొట్ట, నడుము ఏర్పడుతాయి. అయిదవ మాసములో వెన్నెముక ఏర్పడుతుంది. ఆరవ మాసములో ముక్కు, కళ్ళు, చెవులు ఏర్పడూతాయి. ఏడవ మాసములో ప్రాణం వస్తుంది. ఎనిమిదవ మాసానికి అన్ని అవయవాలతో సంపూర్ణ శిశువు తయారవుతుంది. తొమ్మిదవ మాసములో కదలిక ప్రారంభమవుతుంది.

**మం||పంచాత్మకః సమర్థ**

**పంచాత్మక తేజసాది**

**గంధరసశ్చ సమ్యక్**

**జ్ఞానాత్ ధ్యానా ద్యక్షరం ఓంకారం చింతయాతి**

**తదేవాచ ఏకాక్షరం జ్ఞాత్వా**

**అష్టే ప్రకృతయః షోడశ వికారాశ్శరీరే**

**తస్యైవ దేహినోఽధ నవమే మాసే సర్వలక్షణ**

**జ్ఞానకరణ సంపూర్ణో భవతి |**

**పూర్వ జాతిం స్మరతి శుభాశుభం చ కర్మ విందతి. 3**

**భావం:-** తొమ్మిదవమాసములో పంచభూత స్వరూపుడు సమర్ధుడు అవుతాడు. పంచేంద్రియాలతో వాసన చూడటం, రుచి చూడటం, వినికిడి శక్తి, స్పర్శ జ్ఞానం, కంటి చూపు అన్నీ వస్తాయి. అప్పుడు జ్ఞానంతో ధ్యానంతో ఓంకారాన్ని తెలుసుకుంటూ పరమాత్మ చింతన చేస్తాడు. పరబ్రహ్మ స్వరూపమైన ఆ ఏకాక్షరమును తెలుసుకొని ధ్యానిస్తాడు. శరీరంలో 8 ప్రకృతులు, 16 వికారాలు ఉంటాయి. ఈ ప్రకారంగా 9వ మాసములో అన్ని లక్షణాలు పూర్తయి జ్ఞానంతో ప్రకాశిస్తాడు. తన పూర్వ జాతిని, పూర్వ కర్మను చేయబోయే పుణ్య పాప కర్మలను - అన్నింటిని తెలుసుకోగలుగుతాడు. ఇలా పూర్వజన్మ స్మృతి కలిగి ఎలా బాధలు పడతాడో నాలుగవ మంత్రం నుండి తెలుసుకుందాము.

**మం||నానాయోని సహస్రాణి**

**దృష్ట్వాచైవ తతోమయా |**

**ఆహారా వివిధా భుక్తాః**

**పీతాశ్చ వివిధాః స్తనాః ||** 4

**భావం:-** అప్పుడు గర్భంలోని జీవుడు ఈ ప్రకారంగా చింతన చేస్తాడు. నేను అనేక స్త్రీ యోనులను చూచాను. అనేక రకాల ఆహారాన్ని భుజించాను. కుక్క, పంది, పక్షి, పాము, మానవ మొ||న అనేక స్తనముల ద్వారా పాలు త్రాగాను.

**మం||జన్మ భూమిర్భ్వా సర్వాభూః**

**స్మశాన మపిమే పురా |**

**చతురశీతి లక్షేషు**

**యోని భేదేషు దా భవం ||** 5

**భావం:-** నాకు ఈ సమస్త భూమియు జన్మ భూమియే. సమస్త భూమియు స్మశానమే. నేను 84 లక్షల యోని భేదములందు జన్మించాను. అన్ని దేశాలలో, అన్ని ప్రాంతాలలో, ఆకాశంలో, నీటిలో, నిప్పులో, బురదలో - ఎక్కడెక్కడో జన్మించాను. అలాగే ఎక్కడెక్కడో మరణించి స్మశాన భూమిగా చేసుకున్నాను.

**మం||జాతశ్చాస్మి మృతశ్చాస్మి**

**సంసార్యస్మి పునః పునః |**

**జన్మ మృత్యూ పునర్జన్మ**

**పునర్మృత్యుః పునర్దని ||** 6

**భావం:-** ఎన్నోసార్లు పుట్టాను, ఎన్నోసార్లు చచ్చిపోయాను, ఎన్నోసార్లు సంసారినైయున్నాను. పుట్టుట, చచ్చుట, మళ్ళీపుట్టుట, మళ్ళీచచ్చుట - ఈ ప్రకారంగా నా కాలమంతా గడిచిపోయింది.

**మం||గర్భ వాసే మహద్దుఖం**

**మోహాదుఃఖంచ జన్మసు |**

**బాల్యే దుఃఖం తధా శోకః**

**పారవశ్యం చ మూఢతా || 7**

**భావం:-** గర్భవాసం మహాదుఃఖం. మలమూత్రాల గుంట గర్భం. ఇక్కడ అనేక బాధలు, ఇరుకు, సూక్ష్మజీవులు - ఎప్పుడు ఈ బందికానా నుండి బయటపడతానా! అని ఎదురుచూస్తూ మహాదుఃఖాన్ని అనుభవిస్తున్నాను. ఇక జన్మలనెత్తటంలో మోహం మహాదుఃఖం. స్వార్థబుద్ధితో, భోగాసక్తితో, అనిత్యాన్ని నిత్యంగా భావిస్తూ, సుఖభోగాలకై అనేక పాపాలు చేస్తూ మళ్ళీ మళ్ళీ జన్మలకు కారణమౌతున్నాను. బాల్యంలో దుఃఖం, శోకం, పరవశత్వం, మూఢత్వం పెరుగుతున్నాయి.

**మం||హితకరణ మాలస్యం**

**అహితా చరణం తధా |**

**యవ్వనే విషయాసక్తః**

**తాపత్రయని పీడితః || 8**

**భావం:-** చేయవలసిన పనులు చేయటంలో సోమరితనం. ఏవో వంకలు చెబుతూ తప్పించుకోవటం - ఇక చేయకూడని పనులు

చేయుటలో ఆసక్తి. యవ్వనం అంతా విషయాసక్తితో, భోగాసక్తితో చేయకూడని పనులు చేశాను. తాపత్రయాలతో బాధింపబడటం జరుగుతున్నది.

**మం|| చింతా రోగశ్చ వార్ధక్యే**
**మరణేతు మహద్భయం |**
**ఆశయా చాభి మానేన**
**కామక్రోధాది సంకటే ||**
**అత్యుత్కటే మహద్దుఖం**
**అస్వతంత్రశ్చ దుఃఖితః ||** 9

**భావం:-** ముసలితనం అంతా చింతలతోను, రోగాలతోను పీడించబడ్డాను. మరణ సమయం మహాభయంకరం. ఆశచేత, అభిమానంచేత, కామక్రోధాదులనే సంకటములలో తగుల్కోవటం చేత, స్వతంత్రం లేకపోవుటచేత మిక్కిలి దుఃఖం కలుగుతున్నది.

**మం|| దుఃఖ బీజ మిదం జన్మ**
**దుఃఖ రూపంచ దుస్సహం |**
**నివృత్తి ధర్మో నో పాత్తో**
**నయోగ జ్ఞాన సాధనం ||** 10

**భావం:-** అసలు ఈ జన్మ రావటమే దుఃఖానికి కారణం. జన్మ దుఃఖ రూపమైనదియే. నేను నివృత్తి ధర్మాన్ని - అంటే ఈ జన్మలు రాకుండా తప్పించుకొనుటకు - జన్మరాహిత్యానికి - మోక్షానికి ఏమాత్రం ప్రయత్నం చేయలేదు. జ్ఞానసాధన గాని - యోగసాధనగాని ఏమీ

చేయలేదు. ఆత్మజ్ఞానాన్ని పొందాలనే ఆలోచనే రాలేదు. ఏ సాధనా చేయలేదు.

**మం||అహో దుఃఖో దధౌ మగ్నో**

**న పశ్యామి ప్రతిక్రియాం |**

**ధిగజ్ఞానం ధిగజ్ఞానం**

**ధిక్కామ క్రోధ సంకటం || 11**

**భావం:-** ఆహా! నేను దుఃఖ సముద్రంలో మునిగిపోయాను. ఈ దుఃఖాన్ని తప్పించుకునే విధానం ఏమీ తెలియటం లేదు. అజ్ఞానానికి మరల మరల ధిక్కారమగునుగాక! కామక్రోధాల సంకటానికి ధిక్కారమగును గాక! అజ్ఞానం, కామక్రోధాలు పూర్తిగా తొలగిపోవుగాక! వాటిని వదిలి పెడతాను.

**మం||సంసారశృంఖలం దిగ్ధిక్**

**ఆచార్యా జ్ఞానమాప్నుయాం |**

**యది యోన్యాః ప్రముంచామి**

**సాంఖ్యం యోగం సమాశ్రయే || 12**

**భావం:-** జనన మరణ రూప సంసారమనే ఈ గొలుసుకు ధిక్కారమగుగాక! ఈ జన్మలకు కారణం ఏమిటి? ప్రారబ్ధకర్మలే. ప్రారబ్ధకర్మలు ఎలా వస్తున్నాయి? సంచితకర్మల వల్ల. కనుక సంచితకర్మలనే విత్తనాలు పూర్తిగా నశించిపోవాలి. దానితో వాటినుండి ప్రారబ్ధకర్మలు రావు. దానితో జన్మలేదు. అంటే సంచితకర్మలనే విత్తనాలు నశించిపోతే జన్మ అనే వృక్షం ఇక

రానేరాదు. కనుక ఈ గర్భనరకం నుండి బయటపడిన తర్వాత ఈ జన్మలోనైనా ఒక సద్గురువును (ఆచార్యుని) ఆశ్రయించి ఆత్మజ్ఞానాన్ని తెలుసుకుంటాను. దీనికై ఎలాంటి సోమరితనాన్ని దగ్గరకు రానివ్వను. ఈ యోని ద్వారం నుండి బయటపడటంతో నేను సాంఖ్యయోగాన్ని (ఆత్మజ్ఞానాన్ని) తప్పక ఆశ్రయిస్తాను. (ఇది గర్భంలో ఉన్న ప్రతిశిశువు యొక్క కోరిక. కోరికే కాదు, తపన). ఇలా తపనపడి బయటకు వచ్చిన తర్వాత ఇదంతా మరచిపోయి అజ్ఞానంలో పడిపోను. ఖచ్చితంగా ఒక సద్గురువును ఆశ్రయించి నా జీవితాన్ని నందనవనం చేసుకుంటాను.

**మం||అశుభక్షయ కర్తారం**
**ఫలముక్తి ప్రదాయకం |**
**యోన్యాః యది ప్రముంచామి**
**తం ప్రపద్యే మహేశ్వరం || 13**

**భావం:-** ఈ యోని ద్వారం నుండి నేను బయటకు వస్తే అశుభాలను తొలగించువాడు, మోక్ష ఫలితాన్ని ప్రసాదించేవాడు అయిన మహేశ్వరుని శరణు పొందుతాను.

**మం||అశుభక్షయకర్తారం పురుషార్థ ప్రదాయినం |**
**యది యోన్యాః ప్రముంచామి ప్రపద్యే జగదీశ్వరం || 14**

**భావం:-** యోనిద్వారం నుండి నేను బయటకు వస్తే అశుభాలను తొలగించేవాడు, పురుషార్థాలను ప్రసాదించేవాడు అయిన జగదీశ్వరుని శరణు పొందుతాను.

**మం||సర్వశక్తిం చిదాత్మానాం సర్వకారణ కారణం**

**యదియోన్యాః ప్రముంచ్యేయం ప్రపద్యే పరమేశ్వరం |**

**భర్గం పశుపతిం రుద్రం మహాదేవం జగద్గురుం || 15**

**భావం:-** ఈ యోని ద్వారం నుండి నేను బయటకు వస్తే సర్వశక్తిమంతుడు, జ్ఞానస్వరూపుడు, సర్వకారణములకు కారణ భూతుడైనవాడు, భర్గుడు, పశుపతి, రుద్రుడు, మహాదేవుడు, జగద్గురువు అయిన పరమేశ్వరుని శరణు పొందుతాను. (అంతా పరమేశ్వరుడే - పరమాత్మే - **అనే అర్థం** చేసుకోవాలి)

**మం||యోని బంధాత్ ప్రముచ్యేయం |**

**యది తప్స్యే మహత్తపః || 16**

**భావం:-** యోనిబంధం నుండి బయటపడితే నేను గొప్పతపస్సు చేస్తాను.

**మం||గర్భవాసాత్ ప్రముచ్యేయం యది విష్ణుం భజే హృది |**

**అమృత పదమానందం నారాయణ మనామయం || 17**

**భావం:-** ఈ గర్భవాసం నుండి బయటపడితే అమృతత్వాన్ని (మోక్షాన్ని) ప్రసాదించే - ఆనందస్వరూపుడు, అనామయుడైన విష్ణువును హృదయమునందు ధ్యానిస్తాను.

**మం||మాతృ కుక్షౌ నిబద్ధోస్మి ముచ్యేయద్యద్య బంధనైః |**

**వాసుదేవం ప్రతోష్యామి భగవంతం అనన్యధీః || 18**

**భావం:-** నేనిప్పుడు తల్లి గర్భంలో బంధించబడియున్నాను. ఈ బంధం నుండి విడుదల అయితే భగవంతుడైన వాసుదేవుని అనన్యచిత్తంతో భజించి సంతోషపరుస్తాను.

**మం||పురా పరజనస్యార్థే కృతం కర్మ శుభాశుభం |**
**ఏకాకీ తేన దహ్యామి గతాస్తే ఫాలభాగినః || 19**

**భావం:-** పూర్వం నేను ఇతరుల కొరకై అనేక చేయరాని కర్మలను, శుభకర్మలను చేశాను. ఇప్పుడు వాటి ఫలితంగా ఒంటరిగా దహింపబడుతున్నాను, బాధించబడుతున్నాను. నావల్ల ఫలితం పొందిన పుత్రమిత్రకళత్రాదులు అందరూ వెళ్ళిపోయారు.

**మం||నాస్తిక్యేన భయం త్యక్త్వా**
**పాపాన్యకరవం పురా |**
**భుంజామి తత్ఫలం హ్యద్య**
**భవిష్యాం ఆస్తికస్త్వితః || 20**

**భావం:-** పూర్వం నేను నాస్తికుడనై ఎగిరెగిరి పడ్డాను. భయాన్ని వదిలి అనేక పాపకార్యాలు చేశాను. ఇప్పుడు ఆ పాపఫలాన్ని అనుభవిస్తున్నాను. ఇకపై నేను ఆస్తికుడనై ఉంటాను.

**మం||ఏవం నానావిధాఽనర్థాన్**
**పరిచింత్య ముహుర్ ముహుః |**
**శశ్వత్ సాంసారికం దుఃఖం**
**స్మృత్వా నిర్వేద మాప్యచ ||**

**అవిద్యా కామ్య కర్మాద్యైః**

**ముహ్యతే జంతురాంతరః|| 21**

**భావం:-** ఈ విధంగా అనేకమైన అనర్థాల గురించి మాటిమాటికి చింతన చేస్తూ, జనన మరణ సంసార దుఃఖాన్ని అనేకమార్లు స్మరించి స్మరించి, గర్భంలోని జీవుడు నిర్వేదాన్ని పొంది, వైరాగ్యభావంతో పూర్వం అనేక జన్మలలో అజ్ఞానం, కామం, కర్మలు అనే వాటితో మోహాన్ని చెందుతూ ఒక జంతువులాగా ఎలా ప్రవర్తించినదీ గుర్తురాగా ఇప్పుడు ఎవరితోనూ చెప్పుకోలేక దుఃఖంతో దహించుక పోతున్నాడు.

**మం||సవై జంతుః స్త్రీయోని శతం గత్వా**

**యోనిద్వార ముపేత్య ముముక్షుర్యతతే**

**తత్రాశక్తో యంత్రేణ పీడ్యతే**

**మహతా దుఃఖేన క్లిశ్యతి**

**పిష్యతేచ ప్రసూతి వాతేన**

**జాతమాత్రస్తు వైష్ణవేన వాయునా సంస్పృశ్యతే**

**తదాన స్మరతి నైవకించన**

**పారత్రికం వా పరోక్ష దృగ్భవతి || 22**

**భావం:-** ఆ జీవుడు వందలకొద్దీ వేలకొద్దీ స్త్రీల యోని ద్వారాలను పొందియున్నాడు. ఇప్పుడు ఆ యోని ద్వారం నుండి విడుదల పొందటానికి ప్రయత్నిస్తున్నాడు. అలా బయటపడటానికి శక్తిలేక పోవటం చేత యంత్రంలో తగులుకొన్నట్లు (తేనెలో చిక్కిన ఈగలాగా) పీడింపబడుతున్నాడు. గొప్ప దుఃఖంతో క్లేశాన్ని

**పొందుతున్నాడు, ప్రసూతి వాయువు చేత పీడించబడుతున్నాడు. బలవంతంగా ప్రసూతి వాయువుల చేత బయటకు నెట్టబడి కెవ్వున కేకవేసి ఏడుస్తూ బయటపడతాడు. అలా పుట్టిన వెంటనే మాయచేత కప్పబడుతున్నాడు.**

ఆ సమయంలో అతడు పరలోక సాధనను దేనిని కూడా స్మరించడు. అపరోక్ష జ్ఞానం లేకుండా ఉంటాడు.

**మం||భూమి సంస్పర్శనాత్ జంతుః**
**ఉగ్రదృక్ పామరో భవేత్ |**
**జల సంస్పర్శనాత్ ఊర్ధ్వం**
**దృగ్ దోషః తస్యనశ్యతి || 23**

**భావం:-** భూమి యొక్క స్పర్శ తగలటంతోనే ఆ జీవుడు వెంటనే క్రూరదృష్టి గలవాడౌతాడు. పామరుడై అన్ని విషయాలు మరచిపోతాడు. జలంతో కడగటంలో అతడికి ఆ క్రూరదృష్టి దోషం తొలగిపోతుంది.

**మం||సహవై జాతస్య జన్మమరణ**
**కర్మ శుభాశుభ సాధన స్ఫూర్తిః**
**వాసనాశ్చ నిగూఢతాభవంతి || 24**

**భావం:-** జీవుడు పుట్టిన తర్వాత అతడికి జననం, మరణం, శుభాశుభకర్మలు, సాధనలు అనే ఈ విధమైన పూర్వజన్మ విషయాలేవి కూడా గుర్తులేకుండా పోతాయి. అప్పుడతడి

వాసనలన్నీ (పూర్వపు ఆలోచనలన్నీ) నిగూఢములై ఉంటాయి. (అందుకే మనకు ఏమీ గుర్తు ఉండవు)

అందువల్లనే జనులందరూ ఇంక జన్మలు లేవు, పూర్వజన్మలూ లేవు అంటూ ఉంటారు. ఎందుకంటే ఏమీ గుర్తుండకపోవటాన లేవనుకుంటారు. కాని మనకు గుర్తులేని విషయాలన్నీ వాసనా రూపంలో మనలో నిక్షిప్తమై ఉంటాయి. అదే కారణశరీరం. ఇలా కారణశరీరం ఒకటి ఉన్నదని, దానిపై ఆధారపడియే సూక్ష్మశరీరం ఆలోచనలు చేస్తూ నిర్ణయాలు తీసుకుంటుందని, దాని ప్రకారమే స్థూలశరీరం పనిచేస్తుందని తెలియకుండా దాదాపుగా అందరూ కేవల స్థూలశరీరాన్నే దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతూ ఉంటారు. కాని మనం ఏ జన్మలోనైనా చేసిన ఆలోచనలు గాని, తీసుకున్న నిర్ణయాలుగాని, చేసి సంపాదించుకున్న కర్మఫలాలు గాని ఒక్కటి కూడా వృధాపోదు. ఎన్ని జన్మలెత్తి అయినా వాటిని ఖర్చు చేసుకోవాల్సిందే, అనుభవించాల్సిందే.

కనుకనే అన్నింటిని రద్దయ్యే విధంగా ఆత్మజ్ఞానాన్ని పొంది, అనుభవానికి తెచ్చుకొని, మోక్షాన్ని పొందటమే ఏకైక ఉపాయం. ఆ విషయాన్నే శరీర స్థితిని గూర్చి చెబుతూ తరువాతి మంత్రంలో -

**మం||తస్మిన్ లోమ్నాం అష్టాకోటయః తు**
**అసీతి సంధి శతం నవస్నాయు శతాని |**
**హృదయ పలాన్యష్టా, ద్వాదశపలాజిహ్వే**
**పిత్తం ప్రస్థం కఫశ్చాతకం శుక్లం కుడవం |**
**మేధః ప్రస్థాదౌ సర్వం నస్వరం విజ్ఞాయ**

**యథా గర్భగ సుషుమ్నా ప్రతిష్ఠితో భూయాత్**

**జంతు ద్వివేకి ముచ్యతే నపునశ్శరీరం ప్రాప్నోతి 25**

**భావం:-** ఈ శరీరంలో 8 కోట్ల రోమాలు, 8000 సంధులు (80 వందలు), 900 నరములు, గుండె 8 పలములు (3తులాలు = 1పలం), నాలుక 12 పలములు, పిత్తం 1 పడి, కఫం ఒక తూమెడు, శుక్లం 2 తూములు; కొవ్వు 2 పడులు ఉన్నాయి.

ఇవి అన్నీ నశ్వరం - నశించిపోయేవి - అని తెలుసుకొని మానవుడు, తాను గర్భంలో ఉన్నప్పుడు ఎలా సుషుమ్నా నాడియందు స్థిరంగా ఉండి జ్ఞానంతో ఉన్నాడో ఆ విధంగా ఇప్పుడు కూడా వివేకం కలిగినవాడై సర్వకర్మ బంధనాల నుండి విడుదల పొంది, స్వస్థితిలో పరమాత్మ స్థితిలో నిలిచి మోక్షాన్ని పొందాలి. దానికే జీవితాన్ని వినియోగించుకోవాలి. అదే పరమలక్ష్యం కావాలి. ప్రాపంచిక విషయాలు ఎంత గొప్పవైనా వాటిని గడ్డిపరకలాగా త్రోసి వేయగలగాలి. అప్పుడే ఈ మానవజన్మ సార్థకం అవుతుంది. అట్టి జ్ఞాని తిరిగి దేహాన్ని ధరించవలసిన అగత్యం లేదు. అలాగాక ప్రాపంచిక విషయాలకే ప్రాధాన్యత ఇస్తే ఈ అపురూపంగా - దుర్లభంగా లభించిన మానవజన్మను కూడా వ్యర్థం చేసుకున్నవాడే అవుతాడు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకుంటే ప్రయోజనం లేనట్లు ఎంత మొత్తుకున్నా, ఏడ్చినా ప్రయోజనం ఉండదు.

నిజంగా ఈ గర్భోపనిషత్తులో చెప్పిన గర్భస్థ శిశువు యొక్క భావాలన్నీ మనను మోక్షమార్గం వైపు నడిపించి సమస్త దుఃఖ నివృత్తి - శాశ్వత ఆనందప్రాప్తి కొరకేనని మనం గ్రహించాలి. అలా గ్రహిస్తే శాస్త్రం తెలుసుకోవటానికి గాని, సాధనలు చేయటానికి గాని;

వైరాగ్య అభ్యాసానికి గాని, సద్గురు సేవ, పూజ, ధ్యానం ద్వారా గురు అనుగ్రహాన్ని పొందటానికి గాని అలసత్వాన్ని - సోమరితనాన్ని - వంకలు చెప్పటాన్ని దరి చేరనీయకుండా ఉంటాము.

**మం||అన్యధాత్ అజ్ఞస్య సంసారిణః**
**అహరహః క్రిమివత్ తత్ |**
**మూత్రపురీషయోః పానం యధా**
**నరకే తద్వది హైవ శరీరే || 26**

**భావం:-** అలా కాకుండా అజ్ఞానంతో ఈ జననమరణరూప సంసారంలో ఇరుక్కొని, పుడుతూ చస్తూ, మరల పుడుతూ మరలా చస్తూ తల్లి గర్భంలో ప్రవేశిస్తూ నరకంతో సమానమైన తల్లి గర్భంలో కీటకంలాగా మూత్ర పురీష పానం చేస్తూ దుర్భరమైన దుస్థితిలో పడిపోతాం.

**మం||తదేతత్ పరిణామం పరిజ్ఞాయ**
**నిర్విద్యాత్ ఇతి పైప్పలాదం**
**మోక్షశాస్త్రం పరిసమాప్తం**
**పైప్పలాదం మోక్షశాస్త్రం పరిసమాప్త మిత్యుపనిషత్. 27**

**భావం:-** ఈ జరిగే పరిణామాలను బాగా తెలుసుకొని జీవుడు విరక్తి చెంది జన్మ సార్థకం చేసుకోవాలి. **అపురూపంగా** - దుర్లభంగా లభించిన మానవజన్మను సార్థకం చేసుకోవాలి. ఇలా పిప్పలాదమహర్షి ప్రవచించిన మోక్షశాస్త్రం పరిసమాప్తం - ఇలా ఉపనిషత్తు.

**Audio CD, Video DVD, Book, E-Book, Pen Drive, External HDD రూపములలో అందుబాటులో గలవు**

*I.* **మహాభారతం : ఆదిపర్వం, సభాపర్వం, వనపర్వం, విరాటపర్వం, ఉద్యోగపర్వం, భీష్మపర్వం, ద్రోణపర్వం, ..; జీవనసత్యాలు, ధర్మాధర్మ విశ్లేషణ; ద్రౌపది, కర్ణుడు, ప్రశ్నలు - సమాధానములు; శాంతిపర్వం విశేషాలు :**

*II.* **ఆధ్యాత్మిక గ్రంధములు : కర్మసిద్ధాంతం, జీవుల సుడిగుండాలు, ప్రశాంత జీవనానికి 18 సూత్రములు, మరణాన్ని మంగళప్రదంచేసుకో, ఆధ్యాత్మిక జీవనం, ప్రశ్నలు - సమాధానములు;**

*III.* **ప్రకరణ గ్రంధములు : తత్త్వబోధ, భజగోవిందం, శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం, ఆత్మవిద్యావిలాసం, ఉపదేశసారం, ఆత్మబోధ, అద్వైతసారం, సాధనపంచకం, వివేక చూడామణి, నిర్వాణషట్కం**

*IV.* **శ్రీమద్భగవద్గీత : 1-18 అధ్యాయములు**

*V.* **ఉపనిషత్తులు :- ఈశావాస్య, కేన, కఠ, ముండక, మాండూక్య, కైవల్య, గర్భ, సూర్య, దర్శన, తారసార, మహావాక్య, పంచబ్రహ్మ, గోపాలతాపిన్య, వరాహ, శాట్యాయనీ, హయగ్రీవ, దత్తాత్రేయ, గారుడ, కలిసంతరణ, జాబాలి, సౌభాగ్యలక్ష్మీ, సరస్వతీరహస్య, బహ్వృచ, ముక్తిక మొ॥వి.**

*VI.* **భక్తి: శ్రీమద్భాగవతం, శ్రీనారద భక్తి సూత్రములు, శ్రీకృష్ణ అష్టోత్తర శతనామావళి- గజేంద్ర మోక్షం, కుచేలోపాఖ్యానం.**

*VII.* **బ్రహ్మసూత్రములు : శ్రీ బాదరాయణ విరచిత బ్రహ్మసూత్రములు**

*VIII.* **గురువు : గురువు యొక్క అవసరము, ఆషాఢ / గురు / వ్యాస పూర్ణిమ ప్రాధాన్యత, గురువును ఎలా గుర్తించి సేవించాలి, ఎందుకు ?, గురువు పట్ల శిష్యుని కర్తవ్యం, గురూపదేశం, గురువు యొక్క ఆవశ్యకత, గురువు యొక్క అనుగ్రహం ఎందుకు ? ఎలా పొందాలి ?, గురు పాదతీర్థం, గురుగీత**

*IX.* **సాధనలు : పరమార్థ సాధనలు, సమాధి అభ్యాసం**

*X.* **ఇతర గ్రంధములు : మహాత్ముల సూక్తులు, ఉత్తమ జీవనవిధానం, పరమార్థ సాధనలు , మోక్ష సాధనా రహస్యం , ధ్యానం - ప్రయోజనములు, సోऽహం భావన ద్వారా ముక్తి, వినాయక చవితి, విఘ్నేశ్వర గాథ వెనుక ఆధ్యాత్మిక రహస్యం, దసరా పండుగ వెనుక ఆంతర్యం.**

*XI.* **మరెన్నో ఇతర గ్రంధములు**

**Contact : +91 8008539770 / +91 9538858115**

# మావద్ద లభించు గ్రంథములు

1. కర్మసిద్ధాంతం, మంత్రపుష్పం, మరి 4 రచనలు..........................150/-

2. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'భజగోవిందం'................................150/-

3. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'తత్త్వబోధ'....................................200/-

4. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'ఆత్మబోధ'.....................................300/-

5. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం'................150/-

6. భగవాన్ శ్రీ రమణమహర్షులవారి 'ఉపదేశసారం'.....................200/-

7. సదాశివ బ్రహ్మేంద్ర స్వాములవారి 'ఆత్మవిద్యావిలాసం'..............150/-

8. శ్రీ నారదభక్తి సూత్రములు.......................................................250/-

9. శంకరాచార్యులవారి 'వివేకచూడామణి' (8 గ్రంథముల సెట్) 1200/-

10. శ్రీమద్భగవద్గీత (18 గ్రంథముల సెట్) ....................................3000/-

11. ఈశావాస్యోపనిషత్తు...........................................................150/-

12. కేనోపనిషత్తు.....................................................................150/-

13. కఠోపనిషత్తు.....................................................................350/-

14. ముండకోపనిషత్తు...............................................................250/-

15. మాండూక్యోపనిషత్తు...........................................................200/-

16. కైవల్యోపనిషత్తు................................................................200/-

17. సూర్యోపనిషత్తు................................................................200/-

18. ముక్తికోపనిషత్తు...............................................................300/-

19. బ్రహ్మసూత్రములు (2 గ్రంథముల సెట్) ....................................600/-

20. గీతమాలిక (2 గ్రంథముల సెట్) ............................................500/-

21. శ్రీగురుగీత (3 గ్రంథముల సెట్) ............................................700/-

22. మహాభారతం (3 గ్రంథముల సెట్) .........................................800/-

**మొత్తం 52 గ్రంథములు (postal charges) తో కలిపి – 11,000/-**